News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :87 | ఖమ్మం | మంగళవారం, మే 12, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


## ఇంధన భద్రతపై రాజ్‌నాథ్ కీలక భేటీ

- నిత్యావసరాల కొరత రాకుండా పటిష్ఠ చర్యలు
- ప్రజలు ఆందోళన చెందవద్దు
- చమురు పొదుపు, బంగారం కొనుగోళ్లపై ప్రధాని మోదీ పిలుపును అనుసరించాలని విజ్ఞప్తి

4



## జూలై 1 నుంచి 'వీబీ జీ రామ్ జీ'



4

- 125 రోజులకు పెరగనున్న పనిదినాలు
- 20 ఏళ్ల నాటి చట్టానికి కేంద్రం స్వస్తి



## 'భార్య బానిస కాదు!'

- జంతువులా చూసే హక్కు లేదు
- ఆత్మగౌరవంతో బతికే హక్కు అందరికీ ఉంది
- సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు
- గృహ హింస కేసులో నిందితుడి ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ

4



2

## మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి

సభ్యులుగా శ్రీకాంతాచారి తల్లి, చాకలి ఐలమ్మ మనవరాలు



## ఆరోగ్య శాఖలో కొలువుల పండగ

- నేడు 1919 మందికి నియామక పత్రాల అందజేత
- ఉస్మానియా మెడికల్ కాలేజీలో భారీ కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి దామోదర రాజనర్సింహ

2





## ఓటర్ల మ్యాపింగ్‌ను వేగవంతం చేయండి

- ఈ నెలాఖారుకు 90 శాతం పురోగతి సాధించాలి
- సీఈఓ సుదర్శన్ రెడ్డి ఆదేశం
- కలెక్టర్లతో వీసీ
- గ్రేటెడ్ కమ్యూనిటీలు, నివాస సంఘాలను భాగస్వామ్యం చేయాలని సూచన

2

## గుప్తనిధుల కోసమే ఆలయం కూల్చివేత

- రేవంత్ డైరెక్షన్‌లోనే కూల్చివేతలు
- కూల్చిన ఆలయం వద్ద పరిశీలించిన హరీష్ రావు

3



## పరారీలో కేంద్ర మంత్రి కొడుకు బండి భగీరథ

- నిందితుడిని పట్టుకుంటాం
- మరోసారి బాధితురాలి స్టేట్‌మెంట్ రికార్డు చేస్తాం
- సిట్ చీఫ్ రితిరాజ్

2



## బండి భగీరథ్ కేసుపై సీఎం సీరియస్

### తక్షణ విచారణకు ఆదేశం

- కేసు నమోదులో జాప్యంపై ఆగ్రహం
- చట్టం ఎవరికీ చుట్టం కాదన్న ముఖ్యమంత్రి
- సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ ఉత్తర్వులు
- మహిళా ఐపీఎస్ పర్యవేక్షణలో దర్యాప్తు



**హైదరాబాద్, మే 11 :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ కేసులో తక్షణమే లోతైన విచారణ జరిపించాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. మే 8వ తేదీనే ఫిర్యాదు అందినప్పటికీ, ఇప్పటివరకు నిందితుడిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని, కనీసం ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం ఎందుకు జరిగిందని ఆయన పోలీసులను ప్రశ్నించారు. ఈ క్రమంలోనే కేసు సమగ్ర విచారణ కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. బాధితురాలు మైనర్ బాలిక కావడం, కేసు అత్యంత సున్నితమైనది కావడంతో, ఈ దర్యాప్తును ఒక మహిళా ఐపీఎస్ అధికారి పర్యవేక్షణలో

మిగతా 2 లో



## రాష్ట్రానికి వచ్చి ప్రధాని సుద్దులు

అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా మాటలెందుకు ప్రధాని పర్యటనపై మంత్రి పొన్నం వ్యాఖ్యలు

.. వివరాలు 3లో



## కార్మికుల సంక్షేమమే మా ధ్యేయం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్ కమిటీ కీలక భేటీ

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు

.. వివరాలు 3లో

# అందరికీ సమాన విద్యే మా లక్ష్యం

### కుల వివక్షకు చరమగీతం..

## కులాల కుంపట్లు వద్దు.. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లే ముద్దు



## రాష్ట్ర ప్రయోజనాల కోసమే కేంద్రంతో సఖ్యత

### బీజేపీ అంటే 'బ్రిటిష్ జనతా పార్టీ'

### విభజించి పాలించడమే వారి నైజం



- అనుభవరాహిత్యం, అహంకారంతో దేశానికి నష్టం
- చిట్‌చాట్‌లో సీఎం సంచలన వ్యాఖ్యలు

2

- నాణ్యత లేని కిట్లు ఇస్తే 'బొక్క'లో వేయిస్తా!
- టీచర్లూ.. ఒక గంట అదనంగా పనిచేయండి
- 60 రోజుల్లోనే 11 వేల ఉద్యోగాల భర్తీ
- రూ.1,100 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- 100 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం
- ఎల్బీ స్టేడియంలో 'విద్యా వారోత్సవాలు' ప్రారంభం

**హైదరాబాద్, మే 11:** రాష్ట్రంలో కులాల వారీగా విడిపోయిన విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి, అందరికీ సమానమైన నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సోమవారం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన 'విద్యా వారోత్సవాల'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ. 1,011 కోట్లతో నిర్మించనున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్'కు శంకుస్థాపన చేయడంతో పాటు విద్యాశాఖకు సంబంధించి మొత్తం



## మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా
# గద్వాల విజయలక్ష్మి

**సభ్యులుగా శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలు**

**హైదరాబాద్, మే 11:** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌కు ప్రభుత్వం కొత్త నియామకాలు చేపట్టింది. మహిళా హక్కుల పరిరక్షణ, మహిళా సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం కీలకమైన తెలంగాణ మహిళా కమిషన్‌కు చైర్ పర్సన్‌గా మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని నియమించింది. అలాగే కమిషన్ సభ్యులుగా ప్రభుత్వం పలువురు ప్రముఖ మహిళలకు అవకాశం కల్పించింది. ఈ నియామకాల్లో తెలంగాణ ఉద్యమం, సామాజిక సేవ, మహిళా హక్కుల ఉద్యమాల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి తల్లి కాసోజు శంకరమ్మను మహిళా కమిషన్ సభ్యురాలిగా రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకాంతచారి త్యాగం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ నియామకంతో తెలంగాణ ఉద్యమ కుటుంబాలకు ప్రభుత్వం గౌరవం ఇచ్చినట్లయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను కూడా కమిషన్ సభ్యురాలిగా కాంగ్రెస్ సర్కార్ నియమించింది. చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో కీలక వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆమె కుటుంబానికి ఈ నియామకంతో ప్రాధాన్యం సంతరించుకుంది. మహిళా కమిషన్ సభ్యులుగా శశికళ యాదవ్ రెడ్డి, సదాలక్ష్మి, రాధాభాయి, ఉజ్మా షకీరాలను కూడా ప్రభుత్వం నియమించింది. వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తోందని, మహిళల సమస్యల పరిష్కారంలో కమిషన్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు.

## 13న పాలిటెక్నిక్ ప్రవేశ రీక్ష

**హైదరాబాద్, మే 11:** రాష్ట్రంలో ఈనెల 13న నిర్వహించనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకుఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ,ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు వ్యవసాయ, ఉద్యానవన , వెటర్నరీ డిప్లొమా కోర్సుల ప్రవేశానికి ఉదయం 11 గంటల నుంఇ మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 56,494 మంది విద్యార్థులు, 49,945 మంది విద్యార్థినులు పరీక్షలకు దరఖాస్తులు చేసుకున్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 293 పరీక్ష కేంద్రాను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు పరీక్ష సమయానికి గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులను అనుమతించబోమని వివరించారు.

# ఓటర్ల మ్యాపింగ్‌ను వేగవంతం చేయండి

**సీఈఓ సుదర్శన్ రెడ్డి ఆదేశం**

**ఈ నెలఖారుకు 90 శాతం పురోగతి సాధించాలి**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్**



**హైదరాబాద్, మే 11 :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన 'స్పెషల్ ఇన్వెస్టిగేషన్ రివిజన్' (సర్) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని సీఈఓ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, నమోదు అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలోనే షెడ్యూల్ ప్రకటించనున్న నేపథ్యంలో, ఈ నెలాఖరు నాటికి మ్యాపింగ్ ప్రక్రియలో కనీసం 90 శాతం పురోగతి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. మ్యాపింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు వివిధ రెసిడెన్షియల్ అసోసియేషన్లు, గేటెడ్ కమ్యూనిటీల సహకారం తీసుకోవాలని సీఈఓ సూచించారు. స్లమ్ ఏరియాలు (బస్తీలు), గేటెడ్ కమ్యూనిటీలను స్వయంగా సందర్శించి అక్కడి ప్రతినిధులతో మాట్లాడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ తమ పరిధిలోని బీఎల్‌ఓలను సంప్రదించి స్వచ్ఛందంగా మ్యాపింగ్ చేయించుకోవాలని కోరారు. ఓటర్లకు సహాయం అందించేందుకు సూపర్ వైజర్ స్థాయి అధికారులతో ప్రత్యేక 'హెల్ప్ డెస్క్'లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలు, రేషన్ షాపు డీలర్లు, ఉద్యోగ సంఘాలను కూడా ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలన్నారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు మరియు శాశ్వతంగా చిరునామా మార్చుకున్న ఓటర్ల వివరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం అటువంటి ఓట్లపై తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే 80 ఏళ్లు పైబడిన ఓటర్ల మ్యాపింగ్‌ను కూడా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై మ్యాపింగ్ పురోగతిని వివరించాలని కలెక్టర్లకు తెలిపారు. ఎన్నికల విధుల్లో లేని అనధికార వ్యక్తులతో ఎటువంటి గోప్యసమాచారాన్ని పంచుకోవద్దని సీఈఓ హెచ్చరించారు. అటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇళ్లను లేదా ఓటర్లను గుర్తించడంలో మాత్రమే బీఎల్‌ఓల సహాయం తీసుకోవాలని, తప్పుగా జరిగిన మ్యాపింగ్‌లను తక్షణమే సరిదిద్దాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి, నోడల్ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్లు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

# అందరికీ సమాన విద్యే మా లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

రూ. 1,100 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ అంటూ కులానికో రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయడం వల్ల సమాజంలో కుల వివక్ష పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివక్షను రూపుమాపేందుకే 100 నియోజకవర్గాల్లో రూ. 20 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని చేపట్టామన్నారు. ఇక్కడ చదువుకున్న పేద బిడ్డలు గర్వంగా తమ పాఠశాల పేరు చెప్పుకోవాలని ఆకాంక్షించారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మి, అందుకే విద్యాశాఖను మరెవరికీ ఇవ్వకుండా తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. సమీక్షల సమయంలో తనను సీఎంగా కాకుండా విద్యాశాఖ మంత్రిగా చూడాలని అధికారులను కోరారు. ప్రభుత్వ విద్యపై తమకున్న చిత్తశుద్ధిని చాటుతూ, అధికారంలోకి వచ్చిన కేవలం 60 రోజుల్లోనే 11,000 ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేశామని సీఎం గుర్తు చేశారు. ఏలాంటి వివాదాలకు తావులేకుండా 36 వేల మంది టీచర్ల బదిలీలు, 22 వేల మందికి పదోన్నతులు కల్పించామని, ఈ విజయాన్ని నీతి ఆయోగ్ సైతం అభినందించిందని గర్వంగా ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను ప్రవేశపెడుతున్నామని, బడ్జెట్‌లో విద్యకు కేటాయింపులను 8 శాతం నుండి 15 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు.

**నాణ్యత లేని కిట్లు ఇస్తే 'బొక్కలో' వేయిస్తా!**

విద్యార్థుల కోసం రూ. 1,000 కోట్లతో పంపిణీ చేస్తున్న ఎడ్యుకేషన్ కిట్ల నాణ్యతను తానే స్వయంగా పరిశీలించానని సీఎం తెలిపారు. విద్యార్థులకు నాణ్యత లేని వస్తువులను సరఫరా చేసే కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టడమే కాదు.. వారిని జైలుకు (బొక్కలో) పంపే బాధ్యత తనదని హెచ్చరించారు. విద్యార్థుల సంక్షేమం కోసం కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం, డైట్ ఛార్జీలను 40 శాతం పెంచామన్నారు. కొడంగల్‌లో పైలట్ ప్రాజెక్టుగా బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించామని, త్వరలోనే అన్ని స్కూళ్లలో పాలు, రాగిజావతో కూడిన పోషకాహారాన్ని అందిస్తామని చెప్పారు. ఉపాధ్యాయులపై నమ్మకం ఉంచుతూ ఒకటో తారీఖునే జీతాలు అందజేస్తున్నామని, టీచర్లు తమ ఉద్యోగాన్ని కేవలం పనిగా కాకుండా ఒక బాధ్యతగా భావించాలని కోరారు. 19 లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని, వారి తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూడాలంటే టీచర్లు రోజుకు ఒక గంట అదనంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. విదేశీ విద్యా విధానాలను అధ్యయనం చేయడానికి ఇప్పటికే 25 మంది టీచర్లను ఫిన్‌లాండ్‌కు పంపించామని, అవసరమైతే మరిన్ని దేశాలకు పంపిస్తామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలు అనాథ శరణాలయాలు కావని, అవి దేశ భవిష్యత్తును నిర్మించే వేదికలని ముఖ్యమంత్రి ఉద్వేగభరితంగా ప్రసంగించారు.



# రాష్ట్ర ప్రయోజనాల కోసమే కేంద్రంతో సఖ్యత



- బీజేపీ అంటే 'బ్రిటిష్ జనతా పార్టీ'
- విభజించి పాలించడమే వారి నైజం
- అనుభవరాహిత్యం, అహంకారంతో దేశానికి నష్టం
- చిట్‌చాట్‌లో సీఎం సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 11:** రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం తప్పనిసరి అని, అయితే తెలంగాణ హక్కుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ వైఖరి, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై ఘాటుగా స్పందించారు. తాము బీజేపీని ఓడించి అధికారంలోకి వచ్చామని, కానీ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిందేనని ఆయన వ్యాఖ్యానించారు. బీజేపీని 'బ్రిటిష్ జనతా పార్టీ'గా రేవంత్ రెడ్డి అభివర్ణించారు. బ్రిటిష్ వారి తరహాలోనే విభజించి పాలించడం ఆ పార్టీ సిద్ధాంతమని ఆరోపించారు. బీజేపీ ఎన్నికల విధానం 'జెమిని సర్కస్'లా ఉంటుందని ఎద్దేవా చేశారు. అనుభవరాహిత్యం, అహంకారం వల్ల దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నారని మండిపడ్డారు. ప్రజలను బంగారం కొనొద్దు, విమానాల్లో ప్రయాణించొద్దు అని చెప్పడం కేంద్ర ప్రభుత్వ విదేశాంగ, ఆర్థిక విధానాల వైఫల్యమేనని ధ్వజమెత్తారు. ఏ రాష్ట్రంలో గెలవాలన్నా అక్కడ ఎఫ్ఐఆర్‌లను ఆయుధంగా వాడుకోవడం బీజేపీకి అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తన లక్ష్యమని, దీనికి ప్రధాని మోదీ కూడా అంగీకరించారని రేవంత్ తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుకు కేంద్రం 50 శాతం నిధులు ఇవ్వాలని కోరామని, మెట్రో విస్తరణ, కాకతీయ టెక్స్‌టైల్ పార్క్, మూసీ ప్రాజెక్టు వంటి అంశాలపై కేంద్రం సానుకూలంగా స్పందించాలని ఆకాంక్షించారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం కేంద్రాన్ని నిధులు అడగలేదని, తాము మాత్రం తెలంగాణ హక్కుల కోసం అడుగుతున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఏకంగా 818 మంది మావోయిస్టులు సరెండర్ కావడం చారిత్రాత్మకమని సీఎం తెలిపారు. బుల్లెట్ కాదు బ్యాలెట్ అని కాంగ్రెస్ ఎప్పటి నుంచో చెబుతోందని, చివరకు మావోయిస్టులు కూడా అదే మార్గంలోకి వచ్చారని వ్యాఖ్యానించారు. గణపతి వంటి సీనియర్ నేతలు కూడా జనజీవన స్రవంతిలోకి రావాలని, వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయం అందిస్తామని పిలుపునిచ్చారు.

# బండి భగీరథ్ కేసుపై సీఎం సీరియస్

మొదటి పేజీ తరువాయి

కొనసాగించాలని డీజీపీ నిర్ణయించారు. విచారణలో ఎలాంటి లోపాలు జరగకుండా, అత్యంత పారదర్శకత పాటించాలని సిట్ బృందానికి దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే బాధితురాలి స్టేట్‌మెంట్‌ను చట్టప్రకారం రికార్డ్ చేసిన పోలీసులు, సంఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా మరియు డిజిటల్ ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటనలో ఉన్న సమయంలో ఈ కేసు వెలుగులోకి రావడంతో రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా ప్రకంపనలు మొదలయ్యాయి. కేంద్రమంత్రి కుమారుడు కావడంతోనే ప్రభుత్వం రక్షణ కల్పిస్తోందంటూ ప్రతిపక్షాల నుండి విమర్శలు వెల్లువెత్తాయి. అయితే, చట్టం ముందు ఎవరూ అతీతులు కారని, నేరం రుజువైతే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం స్పష్టం చేసింది. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసుపై ప్రస్తుతం సిట్ బృందం దర్యాప్తును ముమ్మరం చేసింది. నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.





## పరారీలో బండి కొడుకు

**నిందితుడిని పట్టుకుంటాం**

**సిట్ చీఫ్ రితిరాజ్ ధీమా**

**హైదరాబాద్, మే 11:** రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసులో దర్యాప్తు వేగవంతమైంది. ఈ కేసు విచారణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం రంగంలోకి దిగింది. సిట్ చీఫ్, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ సోమవారం పేట్ బషీరాబాద్ ఏసీపీ, ఇన్‌స్పెక్టర్లతో సమీక్ష నిర్వహించి కేసు పురోగతిని పర్యవేక్షించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఈ కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, త్వరలోనే అతడిని పట్టుకుంటామని స్పష్టం చేశారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ (684/2026) ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు డీసీపీ రితిరాజ్ తెలిపారు. ఇప్పటికే బాధితురాలి స్టేట్‌మెంట్‌ను ఒకసారి రికార్డ్ చేశామని, మరిన్ని వివరాల కోసం మరోసారి స్టేట్‌మెంట్ తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఫోన్ కాల్ డేటా, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించాల్సి ఉందని, చట్టప్రకారం నేరం రుజువైతే నిందితుడిని కచ్చితంగా అరెస్ట్ చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బాధితురాలికి న్యాయం చేయాల్సిన బాధ్యత తమపై ఉందని, దర్యాప్తులో ఎలాంటి జాప్యం జరగకుండా కార్యాచరణ సిద్ధం చేశామని వివరించారు.

# ఆరోగ్య శాఖలో కొలువుల పండగ

**నేడు 1919 మందికి నియామక పత్రాల అందజేత**

**నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం..**

**ఉస్మానియా మెడికల్ కాలేజీలో భారీ కార్యక్రమం**

**హాజరుకానున్న మంత్రి దామోదర రాజనర్సింహ**

**హైదరాబాద్, మే 11 :** అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు తీపి కబురు అందించింది. రాష్ట్ర ఆరోగ్య శాఖలో నూతనంగా ఎంపికైన 1919 మంది నర్సింగ్ ఆఫీసర్లకు మంగళవారం నియామక పత్రాలను అందజేయనుంది. కోఠిలోని ఉస్మానియా మెడికల్ కాలేజ్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ భారీ బహిరంగ సభలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థులకు ఆర్డర్లు అందజేస్తారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా అత్యంత పారదర్శక పద్ధతిలో ఈ ఎంపిక ప్రక్రియ పూర్తయింది. ఆరోగ్య శాఖలోని 1919 పోస్టులతో పాటు కార్మిక (లేబర్) శాఖలో మరో 257 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను కూడా ప్రభుత్వం భర్తీ చేస్తోంది. భారీ సంఖ్యలో అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యే అవకాశం ఉండటంతో ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రాంగణంలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ సౌకర్యంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ వసతులను మంత్రి స్వయంగా పర్యవేక్షించారు. ఈ నియామకాల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏళ్ల తరబడి వేధిస్తున్న సిబ్బంది కొరత తీరనుంది. నూతనంగా ఎంపికైన నర్సింగ్ ఆఫీసర్లను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బోధనాసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నియమించనున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు ఈ నియామకాలు కీలకమని అధికారులు భావిస్తున్నారు. కరోనా వంటి క్లిష్ట సమయంలో నర్సులు అందించిన సేవలు వెలకట్టలేనివని, వారిని గౌరవించుకోవడానికే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం రోజే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణలో నర్సుల పాత్ర ఎంతో గొప్పదని, కొత్తగా విధుల్లో చేరేవారు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెంచాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నియామక కార్యక్రమం ముగిసిన వెంటనే అభ్యర్థులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో విధుల్లో చేరాలని అధికారులు సూచించారు.



## కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను వెంటనే బర్తరఫ్ చేసి, బండి సంజయ్ కొడుకుని వెంటనే అరెస్ట్ చెయ్యాలని ఇచ్చోడా మండల కేంద్రంలో రాస్తా రోకో చేసిన ఇచ్చోడా బీఆర్ఎస్ నాయకులు....



అదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి.....మైనర్ బాలిక అని తెలిసి కూడా బండి సంజయ్ కుమారుడు అత్యాచారానికి ఒడిగట్టాడు.
బీజేపీ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి. పోక్సో కేసులో నిందితుడైన కేంద్ర మంత్రి కొడుకుపై కఠిన చర్యలు తీసుకుని, ఆ బాలికకు న్యాయం జరిగేలా చూడాలి అని, పోక్సో కేసులో ఎఫ్ఐఆర్ చేసి 3 రోజులు గడిచినా.. అరెస్టు చేయరా,
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదైన పోక్సో కేసు వ్యవహారంలోనూ సైబరాబాద్ పోలీసులు విచిత్ర ధోరణి అవలంబిస్తున్నారు. సాధారణంగా మైనర్‌పై ఎవరైనా అఘాయిత్యాలకు పాల్పడినట్టు ఫిర్యాదులు అందిన వెంటనే ఆరోపణలు ఎదుర్కొనే వ్యకిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, సదరు వ్యక్తిని పిలిపించి విచారిస్తారు.కానీ బండి భగీరథ్ కేసు వ్యవహారంలో చూపిస్తున్న ఉదాసీనత సామాన్యులపై మాత్రం కనిపించదు. లైంగిక దాడి కేసు లేదా పోక్సో కేసు నమోదైనప్పుడు వెంటనే ఆరోపణలు ఎదుర్కొనే వ్యక్తిని పిలిపించి విచారణ మొదలుపెడతారు. విచారణ పేరుతో నిజాలను రాబట్టేందుకు నిందితుడికి చుక్కలు చూపిస్తారు కానీ లైంగిక వేధింపులకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న భగీరథ్‌పై ఎఫ్ఐఆర్ నమోదై మూడు రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు కనీసం నిందితుడిని పిలిపించి విచారించే సాహసం పోలీసులు చేయలేదు అని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి కలిసి బండి సంజయ్ కొడుకు ని కాపాడుతున్నారని, వెంటనే బండి సంజయ్ కొడుకుని అరెస్ట్ చేసి, బండి సంజయ్ ను బర్తఫ్ చెయ్యాలని ఇచ్చోడా మండల కేంద్రం లో ధర్నా చేసారు,ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, మాజీ సర్పంచ్ ముండే పాండురంగ్, నర్వాడే రమేష్, సర్పంచ్ అల్తాఫ్, సర్పంచ్ ఆజిజ్ ,సర్పంచ్ ప్రవీణ్, సాబీర్, ప్రవీణ్,గణేష్,లక్ష్మి మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# బిజెపి, బిఆర్ఎస్ పార్టీ, వార్డు మెంబర్స్, కాంగ్రెస్ పార్టీలో చేరికలు,

**మే 11 (సీ కే న్యూస్) చేగుంట :**దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా బారీగా చేరికలు,
చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామ పంచాయతీ 7 గురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చేరడం జరిగింది,
1వ వార్డు సభ్యులు మఠం నాగరాజ్ .2వ వార్డ్ సభ్యులు నీల నర్సింలు.3వ వార్డ్ సభ్యులు చాకలి శ్యామల నవీన్ .4వ వార్డు సభ్యులు నీల మణెమ్మ బిక్షపతి 5వ వార్డ్ సభ్యులు కుమ్మరి రమ్య రాజు 6వ వార్డ్ సభ్యులు గుండమైన నవీన్ 8వ వార్డు సభ్యులు నెల్లూరి లక్ష్మీ కనకయ్య. వీరందరికి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి మరియు వార్డు సభ్యులు వారి గ్రామ సమస్యలను చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి తెలియజేయడం జరిగింది, ఇబ్రహీంపూర్ గ్రామానికి సుమారుగా 30 లక్షల రూపాయల నిధులను జిల్లా ఇన్చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి కొరకు శాంక్షన్ చేయించడం జరుగుతుంది అని అన్నారు,
ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ చేగుంట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సంద్రుగు స్రవంతి సతీష్ ఇబ్రహీంపూర్ ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్ చేగుంట ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ . నయీమ్ తదితరులు పాల్గొన్నారు



## రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సరిత తిరుపతయ్య.

**సీకే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.**ఈరోజు హైదరాబాద్‌లోని ప్రగతిభవన్ లో రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ మరియు గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీమతి సరిత తిరుపతయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.
?తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించినందుకు, ఈ సందర్భంగా మంత్రి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.
నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రితో చర్చించడంతో పాటు, రాబోయే రోజుల్లో సమాఖ్య ద్వారా కులవృత్తిదారుల ఆర్థికాభివృద్ధికి మరియు ప్రజా సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వివరించారు.



ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో, ప్రజా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
వీరితో పాటు.జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ఉన్నారు.

## తడిసిన మొక్కజొన్నను పరిశీలించిన,

- ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం అలంపూర్ చౌరస్తా నందు భారీ వర్షాలకు తడిసిన మొక్కజొన్న ధాన్యాన్ని అలంపూర్ ఎమ్మెల్యే శ్రీ విజయుడు స్వయంగా ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.



**సీకే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** అనంతరం నష్టపోయిన రైతులకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తక్షణమే తరలించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం స్పందించి రెండు రోజుల్లో ధాన్యాన్ని తరలించకపోతే, రైతుల పక్షాన మూడో రోజు నుంచి ధర్నాలు చేపడతామని ఎమ్మెల్యే హెచ్చరించారు. రైతులను ఆదుకునే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా అయిజ మండలం

## గద్వాల పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో నిర్వహించిన శ్రీ శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం..

**సీకే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి. బోయ కిష్టన్న**



భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక శోభతో ఘనంగా జరిగింది. మహోత్సవం సందర్భంగా కాలనీ మొత్తం భక్తిమయ వాతావరణంతో కళకళలాడింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు.
ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా సాగింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణం కన్నులపండువగా జరిగింది. భక్తులు భక్తి గీతాలు, హరినామ సంకీర్తనలు ఆలపిస్తూ కార్యక్రమాన్ని మరింత ఆధ్యాత్మికంగా మార్చారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.
కార్యక్రమానికి హాజరైన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులందరూ స్వామివారి దివ్య ఆశీస్సులు పొందుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీ యువకులు, పెద్దలు, మహిళలు కలిసి సమిష్టిగా మహోత్సవాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది.
శ్రీ సత్యనారాయణ స్వామి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఈ మహోత్సవం గద్వాల పట్టణంలో ఆధ్యాత్మిక వైభవానికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఆర్ నాగేందర్, ప్రధాన కార్యదర్శి పోతు ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ , కోశాధికారి వెంకటయ్య, ఆలయ కమిటీ సభ్యులు మరియు గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ జి వేణుగోపాల్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

## నకిలీ సర్టిఫికెట్లు.. నకిలీ స్టాంపులు, అక్రమార్కులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని


- జిల్లా కలెక్టర్ రిజ్వన్ బాషా షేక్ గారికి వినతి పత్రం అందజేత భీమ్ ఆర్మీ
- క్రిమినల్ కేసులు నమోదు చేసి పీడీ యాక్ట్ ప్రయోగించాలి
- గద్వాల జిల్లాలో నకిలీ సర్టిఫికెట్లు, నకిలీ ప్రభుత్వ స్టాంపులు తయారు చేస్తూ అమాయకులను మోసం చేస్తున్న దుండగులను వెంటనే గుర్తించాలి..

**సి కె న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న**
భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మాచర్ల ప్రకాష్ భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు మెల్లచెరువు వర్షిత్ జోగులాంబ గద్వాల జిల్లాలో నకిలీ స్టాంపులు నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి పేద అమాయకులను మోసం చేసే వారిని కఠిన చర్యలు తీసుకోవాలని ఈరోజు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా కి భీమ్ ఆర్మీ నాయకులు అందజేశారు ఈ అక్రమ దందా వెనుక ఉన్న ఎంతటి వారినైనా వదలకుండా కఠినమైన కేసులు (జతీఅఎఅఖుశ్రీ ఝువం) నమోదు చేయాలనీ వారు కోరారు, ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న ఇటువంటి అసాంఘిక శక్తులపై పి.డి (ూణ) యాక్ట్



ప్రయోగించాలనీ, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న ముఠాలను కఠినంగా శిక్షించాలనీ నకిలీ ముఠాను వెంటనే గుర్తించి వారిని కఠినమైన చర్యలు తీసుకోవాలని భీమ్ ఆర్మీ నుండి విజ్ఞప్తి చేశారు అక్రమార్కులను కఠినంగా ఇక్షించాలని జిల్లా కలెక్టర్ గారిని వినతిపత్రం ద్వారా భీమ్ ఆర్మీ నాయకుల కోరారు ఈ విషయమే పూర్తి దర్యాప్తు చేస్తున్నామని కలెక్టర్ గారు తెలియజేశారు.

## జోగులాంబ రైల్వే స్టేషన్‌లో విషాదం రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వృద్ధుడు మృతి..



**సి కె న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** జోగులాంబ రైల్వే స్టేషన్‌లో విషాదం రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వృద్ధుడు మృతి
రైలు నుంచి జారి పడటంతో నడుము వరకు తెగిపోయి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం మృతుడి వద్ద షాద్‌నగర్-తిరుపతి గద్వాల-కర్నూలు రైలు టికెట్లు లభ్యం మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచిన పోలీసులు..
గుర్తుపట్టిన వారు 8341252529 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని హెడ్ కానిస్టేబుల్ అశోక్ విజ్ఞప్తి..
రైలు నుంచి జారి పడటంతో నడుము వరకు తెగిపోయి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం మృతుడి వద్ద షాద్‌నగర్-తిరుపతి గద్వాల-కర్నూలు రైలు టికెట్లు లభ్యం మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచిన పోలీసులు..
గుర్తుపట్టిన వారు 8341252529 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని హెడ్ కానిస్టేబుల్ అశోక్ విజ్ఞప్తి..

## హైవేపై బీహార్ కూలీల దాడి: యువకులకు గాయాలు

**సికే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.**మానవపాడు: హైవే పనుల కోసం వచ్చిన బీహార్ కూలీలు ఆదివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో వీరంగం సృష్టించారు. బొలెరో వాహనంతో అమరవాయి యువకులను వెంబడించి, రాళ్లు, రాడ్లతో విచక్షణారహితంగా దాడి చేశారు. బాధితులు ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు పోలీసులను ఆశ్రయించారు.



స్థానికులపై పరాయి రాష్ట్ర కూలీల దాడిపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఐజజ కార్యదర్శి సిరాజ్ డిమాండ్ చేశారు. దాడికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ప్రజనగణన ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి.



**జిల్లా కలెక్టర్ అంకిత్.**
**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 11,**జనగణన కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి ప్రారంభమైన ఇంటింటి సర్వే అత్యంత కీలకమైన ప్రక్రియ అని, అధికారులు సమన్వయం తో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన సర్వే నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గృహ గణన ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రత్యేక చార్జ్ అధికారులు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.
ప్రతిరోజు సర్వే పూర్తైన అనంతరం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అప్లోడ్ చేయాలని ఆదేశించారు.
సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యూమరేటర్ కిట్లు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే అదనంగా మరిన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.నేటి నుండి ప్రారంభమైన గృహ గణన ప్రక్రియ జూన్ 9వ తేదీ వరకు కొనసాగనుందని తెలిపారు. ఈ కాలంలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి నిర్దేశిత ఫార్మాట్‌లో వివరాలను నమోదు చేయనున్నారని చెప్పారు. ఇంటి నంబర్, గదుల సంఖ్య, కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు, ద్విచక్ర వాహనాలు లేదా కార్ల వివరాలు, మొబైల్ నంబర్ వంటి సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు .
ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనలో ఈ గణాంకాలు కీలకంగా ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి జనగణన సర్వేను విజయవంతం చేయాలని సూచించారు

# విద్యా వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి.

- పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- వేసవి శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ అంకిత్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 11, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు సోమవారం జిల్లాలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ అంకిత్ జూలూరుపాడు మండలంలో విస్తృతంగా పర్యటించి పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడం తో పాటు పలు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.

ముందుగా జూలూరుపాడు మండలం దండు తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుమారు రూ.2 లక్షల వ్యయంతో చేపట్టనున్న బాలుర మరుగుదొడ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పలుగు పట్టి గుంత తవ్వి పనులను ప్రారంభించారు. పాఠశాలల్లో పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణంలో విద్య అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు .

అనంతరం పాపకొల్లు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ అక్కడ చేపట్టనున్న ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు శిబిరాల్లో చురుకుగా పాల్గొంటూ కొత్త విషయాలు నేర్చుకోవాలని ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని పూజిత ను జిల్లా కలెక్టర్ అభినందించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు .

జూలూరుపాడు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, కళాశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు వేసవి శిబిరంలో విద్యార్థులకు మ్యూజిక్, డాన్స్, పెయింటింగ్, కంప్యూటర్ స్కిల్స్, బేసిక్ కోడింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మాథ్స్, క్రీడలు, యోగా తదితర అంశాల్లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కు వివరించారు.

శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. వేసవి శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థుల సంఖ్య, నిర్వహణ విధానం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమలోని సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యతో పాటు కళలు, క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలపై కూడా దృష్టి పెట్టాలని తెలిపారు.

పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ప్రతిభా వికాసం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, విద్యా వారోత్సవాల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు, బోధనా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ తెలి

ఈ ఈ కార్యక్రమాలలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ, సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు ప్రధానోపాధ్యాయులు ఎస్కే మీరా సాహెబ్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి......!

- సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్.
- బ్రిడ్జి కూలిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి.....
- సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి,మే 11, ఎండల తీవ్రత రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో పట్టణ వ్యాప్తంగా శివారు కాలనీలలో నీటి ఎద్దడి రోజు రోజుకి పెరుగుతుందని అధికారులు వెంటనే ట్యాంకర్ల ద్వారా మంచినీటి సప్లై చేయాలని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు.. సోమవారం స్థానిక చందర్రావు భవనంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట్రామారావు అధ్యక్షతన జరిగిన సిటిఐ ఎం భద్రాచలం పట్టణ శాఖ కార్యదర్శిల సమావేశానికి ఏజే రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మిషన్ భగీరథ ద్వారా అందే గోదావరి మంచినీరు పట్టణ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మిషన్ భగీరథ పేరుతో చేతి బోర్లను గ్రామపంచాయతీ పూర్తిగా వదిలేసిందని ఈ ప్రభావంతో భగీరథ నీరు రాక చేతి బోర్లు పనిచేయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పంచాయతీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పట్టణంలో ఉన్న అన్ని చేతి బోర్లను రిపేరు చేసి వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. 43 సెంటీగ్రేడ్ల ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.

బ్రిడ్జి కూలిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి

సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి

20 14 లో శంకుస్థాపన చేసి పది సంవత్సరాల పాటు నిర్మించిన భద్రాచలం రెండవ బ్రిడ్జి రెండు సంవత్సరాలు ఒక ముందే అప్రోచ్ రోడ్డు కూలిపోటంపై సమగ్ర విచారణ చేపట్టి సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. రెండో బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కూలిపోయిన సందర్భంలో భారీ వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ఆయన అన్నారు. 1965లో నిర్మించిన మొదటి బ్రిడ్జి ఇప్పటికి ఎక్కువ చెదరకుండా ఉంటే బిజెపి హయంలో నిర్మించిన రెండవ బ్రిడ్జి రెండు సంవత్సరాలకి కూలిపోయిందంటే బిజెపి హయాంలో అవినీతి ఏ స్థాయిలో రాజ్యమేలుతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని అన్నారు. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ అవినీతికి పరాకాష్టగా బ్రిడ్జి ప్రమాదం నిలిచిందని అన్నారు. అప్రోచ్ రోడ్డు కూలిపోయిన ఘటనతో పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారని పర్యాటక కేంద్రమైన భద్రాచలానికి రోజు వందల సంఖ్యలో వాహన రాకపోకలు కొనసాగుతున్నాయని ఈ బ్రిడ్జి నాసిరకంతో నిర్మించడంతో ఏ రోజు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన నెలకుంటుందని అన్నారు. బ్రిడ్జి కూలిన ఘటనపై స్థానిక ప్రజాప్రతిథులు కూడా నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందని నర్సారెడ్డి ఎద్దేవా చేశారు. బ్రిడ్జి ఘటనపై అధికారులు చర్యలకు పూనుకోకపోతే సిపిఐఎం ఆధ్వర్యంలో పోరాటాలు ప్రారంభిస్తామని నర్సారెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐఎం పార్టీద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి నకిరేకంటి నాగరాజు కుంజా శ్రీను డి రాఘవయ్య అజయ్ కుమార్ కనక శ్రీ భూపేంద్ర శాఖ కార్యదర్శులు రమణ రవీందర్ రైతులు పాల్గొన్నారు

# నాణ్యమైన విద్య భవిష్యత్తు, మెదక్ జిల్లా కలెక్టర్, ప్రతిమా సింగ్



మే 11 (సీ కే న్యూస్) చేగుంట : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన, 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఐఎఫ్ పిఎస్ /ఐడిపిఎస్ బోధనతో నాణ్యమైన విద్య-భవిష్యత్తుకు నాంది అనే కార్యక్రమంలో భాగంగా డిజిటల్ క్లాస్ రూమ్ బోర్డులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ విద్యార్థుల కోసం డిజిటల్ విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో, ఈ ఐఎఫ్ పిఎస్ , ఐడిపిఎస్, బోధనను ప్రవేశపెడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు .

ఈ కార్యక్రమంలో -ఇంచార్జి ప్రిన్సిపాల్ స్వర్ణలత, చేగుంట ఎమ్మార్వో శివ ప్రసాద్, లెక్చరర్స్ శ్యాంసుందర్, అరవింద్ రెడ్డి,వెంకటేశ్వర్లు, ప్రమోద్ కుమార్ -కంప్యూటర్ అధ్యాపకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి.



- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 11,ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైందని, ప్రతి అర్హుడైన ఓటరును సరైన విధంగా గుర్తించి మ్యాపింగ్ పూర్తి చేయడం ద్వారా పారదర్శకమైన ఓటరు జాబితా సిద్ధమవుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను రానున్న 15 రోజుల్లో 90 శాతం పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. వీఐపీలు, ఉద్యోగులు వివరాల మ్యాపింగ్ ఇంకా పూర్తి కాని ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

బూత్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఓలు) ప్రజలకు అందుబాటులో ఉండాలని,ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే పరిష్కరించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో మ్యాపింగ్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు స్వయం సహాయక సంఘాలు, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది, సహకారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, మ్యాపింగ్ ప్రక్రియలో తలెత్తుతున్న సందేహాలు నివృత్తి చేయాలన్నారు .

ఇప్పటికే 100 శాతం మ్యాపింగ్ పూర్తి చేసిన నియోజకవర్గాల అధికారులు, సిబ్బంది తక్కువ పురోగతి ఉన్న ప్రాంతాలకు సహకారం అందించాలని సూచించారు. మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో ధృవీకరించి, నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు తొలగింపు ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో వేగవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు, సూపర్వైజర్లు, బిఎల్ఓలు సమన్వయంతో పనిచేస్తూ ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని చెప్పారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో ఇప్పటికే 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేశామని, మిగతా ప్రాంతాల్లో కూడా వేగవంతంగా పురోగతి సాధిస్తున్నామని తెలిపారు.

జిల్లాలో ఇప్పటివరకు 74.45 శాతం మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. రానున్న 15 రోజుల్లో 90 శాతం లక్ష్యాన్ని చేరుకునేలా అన్ని శాఖల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి రోజు పురోగతిని సమీక్షిస్తూ, అవసరమైన మార్గదర్శకాలు జారీ చేస్తున్నామని చెప్పారు. మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డిఓ మధు, ఎన్నికల సూపరింటెంట్ రంగ ప్రసాద్, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం శాంతినగర్ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుక...

- ముఖ్య అతిథిగా పాల్గొని ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన భద్రాచలం సర్పంచ్...
- ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు ఆదినారాయణ దంపతులను నూతన వస్త్రములు పెట్టి సత్కరించిన సర్పంచ్ పూణెం కృష్ణ దొర...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 11,భద్రాచలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రవేశ కార్యక్రమం అంగరంగ వైభవంగా రాష్ట్రంలో నలుమూలల జరుగుతూ ఉండగా, అందులో భాగంగా ఈరోజు భద్రాచలంలో శాంతినగర్ కాలనీలో ఆదినారాయణ దంపతులు ప్రభుత్వం నుంచి పొందిన ఇందిరమ్మ ఇల్లును పూర్తిచేసుకుని ఎంతో ఆనందంగా గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూణెం కృష్ణ గారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కృష్ణ గారు ముఖ్య అతిథిగా పాల్గొని గృహప్రవేశ కార్యక్రమాన్ని పూర్తిచేసి అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారుడైన ఆదినారాయణ వారి దంపతులకు సర్పంచ్ కృష్ణ గారు సన్మానం చేసి నూతన వస్త్రాలు పెట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గారు మాట్లాడుతూ భద్రాచలంలో నిరుపేదలందరూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకోవాలని దానికి కావలసినటువంటి సహాయ సహకారాలు అందించడానికి నేను కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. నిరుపేదలు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశానికి పిలుస్తూ ఉంటే ఎంతో ఆనందంగా ఉందని అర్హులైన ప్రతి ఒక్కరికి భద్రాచలంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామని సందర్భంగా తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, నర్రా రాము ధరపునేని రాంబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకట్, మండల కార్యదర్శి మాచినేని భాను, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు...

# అక్రమంగా జంతువులను తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం- ఎస్పీ రోహిత్ రాజు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 11, రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను పటిష్టంగా అమలు చేయడంలో భాగంగా అక్రమంగా జంతువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో అక్రమ జంతు రవాణాను అరికట్టడానికి పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా తనిఖీలను చేపట్టడం జరుగుతుందని వివరించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సంతలు,బక్రీద్ పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల పనితీరు తదితర విషయాలపై అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా చట్ట విరుద్ధంగా ఆవులు,దూడలను అక్రమంగా రవాణా చేసి,వధించడం పూర్తిగా నిషేధమని,అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇతర రాష్ట్రాలు,జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు 02 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు,03అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి,మొత్తం 05 చెక్‌పోస్టుల వద్ద 24/7 నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి చెక్‌పోస్టులో పోలీస్ సిబ్బందితో పాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు కఠినంగా చేపడుతున్నట్లు వెల్లడించారు.

జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు,నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా పశు వులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు.అలాగే అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని,వ్యక్తిగత దాడులు,గుంపులుగా దాడులు చేయడం కూడా శిక్షార్హమైన నేరాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి పశువుల అక్రమ రవాణా,అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ముఖ్యంగా యువత ఆవేశానికి లోనవకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని,మత పెద్దలు యువతకు శాంతి,సామరస్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్,ఫేస్‌బుక్ వంటి వాటిలో పశువుల అక్రమ రవాణాకు సంబంధించి విద్వేషాలను రెచ్చగొట్టేలా మార్ఫింగ్ ఫోటోలు,అసత్య ప్రచారాలు,ప్రేరేపిత పోస్టులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇందుకోసం జిల్లా పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిరంతర నిఘా ఉంచిందని తెలిపారు.ప్రజల్లో భయాందోళనలు కలిగించే రూమర్లు వ్యాప్తి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని,డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ప్రతీ పండుగ సందర్భంగా ప్రజలు పరస్పరం మతాలను గౌరవించుకుంటూ,శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటానికి ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




**సీకే న్యూస్ । వనపర్తి జిల్లా:** శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తన వంతుగా రూ.3 లక్షల విరాళాన్ని ఎమ్మెల్యే అందించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే పండుగలు గ్రామ ఐక్యతను చాటిచెప్పేవని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా** పెబ్బేరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం నిర్వహించిన వేసవి శిక్షణా తరగతుల శిబిరాన్ని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు, నృత్యం, ఆంగ్లం, గణితం, చిత్రలేఖనం, కరాటే తదితర అంశాలలో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రద్ధతో నేర్చుకోవాలని సూచించారు.

వేసవి సెలవులు కొనసాగుతున్న నేపథ్యంలో వనపర్తి జిల్లా పరిధిలోని 15 కస్తూర్బా గాంధీ పాఠశాలల అధ్యాపకులు రోటేషన్ విధానంలో విధులు నిర్వహిస్తున్నారని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శిక్షణ పొందేలా ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఉద్యోగాలు సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జీసీడీవో ఇందిరా దేవి, పాఠశాల ప్రత్యేక అధికారి, వనపర్తి కస్తూర్బా గాంధీ పాఠశాల అధ్యాపకులు, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడా నూతన ఎస్హెచ్ఓ గా కే నరేష్.



**అదిలాబాద్ జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి** జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి బాధ్యతల స్వీకరణ. అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని దిశా నిర్దేశం

సాధారణ బదిలీల్లో భాగంగా ఇచ్చోడాకు నూతన ఎస్ హెచ్ ఓ గా సీఐ కే నరేష్ ఈరోజు పట్టణంలోని పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసే బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఉట్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేసిన నరేష్, ఇదివరకు జగిత్యాల జిల్లా నుండి ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇచ్చోడ మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, అక్రమ రవాణాలో జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఇదివరకే పనిచేసిన ఇచ్చోడా ఎస్ హెచ్ ఓ బండారి రాజు వరంగల్ కమిషనరేట్ కి బదిలీపై వెళ్లడం జరుగుతుంది.

# అంబేద్కర్ భవనంలో సమస్యలు పరిష్కరించండి



**మే (11) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి:** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవనంలో బాత్రూములు లేకపోవడం తీవ్ర బాధాకరమైన విషయం అంబేద్కర్ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా చైతన్య సమావేశాలు, కార్యక్రమాలు, విద్యార్థుల చదువులకు కేంద్రంగా ఉన్న అంబేద్కర్ భవన్లో కనీస టాయిలెట్ సౌకర్యాలు లేక మహిళలు, విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ఈ సమస్యల పరిష్కారం కోసం బీఎస్పీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారాం గారూ నాయకులు ఈరోజు సబ్ కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ భవన్లో వెంటనే బాత్రూములు, టాయిలెట్లు నిర్మించడంతో పాటు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా తుకారం మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరుతో ఉన్న భవనంలోనే కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే స్పందించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భీమసేన నారాయణ అరుణ్ సిద్దు కాశయ్య నర్సాపూర్ శంకర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం -- పేద కుటుంబలలో వెలుగులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** :తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా నాగులవంచ గ్రామానికి చెందిన షేక్ జన్ సాహెబ్ కుటుంబానికి మంజూరైన ఇంద్రమ్మ ఇంటిని నేడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కంభం వీరభద్రం కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య ముఖ్య అతిథులుగా హాజరై ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు భరోసా కలుగుతోందని పేర్కొన్నారు. ఇల్లు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు షేక్ జాన్ సాహెబ్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో వేషాల సూర్యనారాయణ-లక్ష్మీకాంతమ్మ కుమారుడు శంకర్రావు -- కావ్యశ్రీ వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా హాజరైన చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు నూతన వధూవరులను ఆప్యాయంగా ఆశీర్వదించి, నూతన వస్త్రాలను బహుకరించారు.

ఈ కార్యక్రమంలో రేపల్లెవాడ గ్రామ మాజీ సర్పంచ్ అంగడి ఝాన్సీ సుధాకర్, బండి శ్రీనివాసరావు, షేక్ ఏసోబు, సామినేని శ్రీనివాసరావు కొత్తపెల్లి వెంకటేశ్వర్లు (శివ), కట్ట రాములు, షేక్ పుల్లయ్య, వడ్డెబోయిన గోపి, పగిడిపల్లి నాగరాజు, వడ్రానపు గౌతమ్, పగిడిపల్లి కిషోర్, సామినేని ఫణీందర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఇటీవల తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్పర్సన్ గా నియమితులైన సందర్భంగా,



**సి కె న్యూస్ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా సరిత తిరుపతయ్య కి డీజీపీ సీ.వి ఆనంద్ అభినందనలు తెలియజేసి, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రంఅందజేత.





చింతకాని మండల బి పార్టీ నాయకులు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలో కాటాలు వేసి కల్లాలకే పరిమితమైన మొక్కజొన్నలను వెంటనే తరలించేందుకు చర్యలు తీసుకోవాలని చింతకాని బిఆర్ఎస్ మండల నాయకులు డిమాండ్ చేశారు.

మండలంలో గత 45 రోజులుగా కాటాలు వేసి కల్లాల వద్దనే ఉన్న మొక్కజొన్నలు లారీలు, గోదాముల కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల సొసైటీ అధికారులు రోజుకు కేవలం 200 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రకటించడంతో రైతుల పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందన్నారు.

ఈ సమస్యపై స్పందిస్తూ చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. మండలంలోని రైతుల పరిస్థితి దారుణంగా మారిందని, కాటాలు వేసి 45 రోజులు దాటినా మొక్కజొన్నలను గోదాములకు తరలించలేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వివరించారు.

లారీలు అందుబాటులో లేకపోవడంతో పాటు, లారీ కాంట్రాక్టర్లు కృత్రిమ కొరత సృష్టించి రైతుల నుంచి క్వింటాకు రూ.100 నుంచి రూ.120 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు, బొడ్డు వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా బ్యాటరీ వీల్ చైర్ పంపిణీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 11,** జిల్లా సమీకృత కార్యాలయం ప్రజావాణి కార్యక్రమం నందు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా బ్యాటరీ వీల్ చైర్ అందించడం జరిగింది. దివ్యాంగుల సహాయ ఉపకరణాలు కొరకు టీజీ ఓ బి ఎం ఎం ఎస్ వెబ్ సైట్ ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపిక అయిన బూర్గంపాడు మండలం రెడ్డిపాలెం గ్రామ దివ్యాంగుడు అయినటువంటి చిలకాల నరేష్ కి అందించుట జరిగింది. కార్యక్రమములో డి. వేణు గోపాల్, అదనపు జిల్లా కలెక్టరు మరియు జె.ఎమ్. స్వర్ణలతా లేనినా, జిల్లా సంక్షేమ అధికారిణి, మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ పాల్గొన్నారు.

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ గా శ్రీనివాస్ నియామకం.

। ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 11.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ గా నర్సయ్యగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ తుమ్మల పద్మావతి కీర్తిశేషులు నరసయ్యల కుమారుడు తుమ్మల శ్రీనివాస్ ను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన పేరును ఆమోదించడంతో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారంతో తన వంతు బాధ్యతగా పనిచేసి ఆలయ అభివృద్ధికి తోడ్పడుతానని ఆయన తెలిపారు మండల నాయకులకు కార్యకర్తలకు భక్తులకు ధన్యవాదాలు తెలిపారు

## తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు కన్నెబోయిన గోపి , మండల కాంగ్రెస్ కమిటీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మధిర నియోజకవర్గానికి చెందిన నూతన కాంగ్రెస్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు నూతన అధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా వారు డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకమైన కన్నెబోయిన గోపి , చింతకాని మండల కాంగ్రెస్ కమిటీ నాయకులతో కలిసి వచ్చి భట్టి విక్రమార్కను కలిసి కృతజ్ఞతలు తెలిపి. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు వారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటీ సీఎం నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి, వారికి పలు కీలక సూచనలు చేశారు. "కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, భావజాలానికి కట్టుబడి క్రమశిక్షణతో పని చేయాలి. మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయాలి. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలి." అని సూచించారు. పార్టీ బలోపేతం కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై భట్టి విక్రమార్క వారికి దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో... జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ కార్యదర్శి కొప్పుల గోవిందరావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య , నారగాని శ్రీనివాసరావు,కుక్కల వెంకటేశ్వర్లు, ఉస్మాన్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.?

## పుట్ పాత్ అక్రమణలకు మంగళం పడేనా మంగళవారం పుట్ పాత్ అక్రమణల తొలగింపునకు రంగం సిద్ధం ఇప్పటికే మున్సిపల్, ట్రాఫిక్ పోలీసులు షాపు యజమానులకు మౌఖిక ఆదేశాలు..







**సీకే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** గద్వాల మున్సిపాలిటి పరిధిలోని రోడ్డుకు ఇరువైపులా పుట్ పాత్ అక్రమించి, డబ్బాలు వేసి వ్యాపారాలు కొనసాగించడంతో పాదచారులకు నరకంగా మారిన పుట్‌పాత్ అక్రమణలపై అధికారులు ఉక్కుపాదం మోపనున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా, మంగళవారం భారీ స్థాయిలో అక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టేందుకు గద్వాల మున్సిపల్ మరియు ట్రాఫిక్ పోలీస్ యంత్రాంగం సర్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే మున్సిపల్ అధికారులు అక్రమణకు గురైన పుట్ పాత్ లను , రోడ్లను గుర్తించి మార్కింగ్ వేయడం జరిగింది. ఈ మేరకు ప్రధాన రహదారుల వెంట ఉన్న దుకాణదారులకు, తోపుడు బండ్ల వ్యాపారులకు మున్సిపల్ అధికారులు మరియు ట్రాఫిక్ పోలీసులు మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ట్రాఫిక్ ఆర్ఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ బాల చంద్రుడు కృష్ణవేణి చౌరస్తా నుంచి భీంనగర్ లో గల షాపుల యజమానులకు మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. పుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన షెడ్లు, సామాగ్రిని స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచించారు.

గద్వాల పట్టణంలో కృష్ణవేణి చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా, కృష్ణవేణి చౌరస్తా నుంచి భీంనగర్ వరకు అధికారులు ఎక్కడి వరకు మార్కింగ్ చేశారో అక్కడి వరకు అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిని తొలగించేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది.

# రైతులు భూసార పరీక్షలు, చేయించుకోవాలి

**రైతు పంట మార్పిడిలు చేయాలి,**



**మే 11 (సీ కే న్యూస్) చేగుంట/**సోమవారం చేగుంట మండలంలో చిన్న శివునూర్, పులిమామిడి గ్రామాలలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డా. మహాదేవప్ప మాట్లాడుతూ రైతులు వర్షా కాలం లో వరి పంట సాగు చేసే ముందు పచ్చి రొట్ట పంటలను మోకాలి ఎత్తు వరకు పెంచి కలియ దున్నితే 20–30 శాతం వరకు యూరియా వాడకం తగ్గించవచ్చు అని తెలియచేసారు. పంటలలో రసాయనాలు తప్పనిసరి పరిస్థితి లో మాత్రమే వాడాలి అని, పక్షి స్థావరాలను, లింగ ఆకర్షణ బుట్టలను వాడి పురుగులను నియంత్రించాలని సూచించారు. లెగ్యూమ్ జాతికి చెందిన అపరాలు మరియు నూనె గింజల పంటలతో పంట పంట మార్పిడి పాటించడం, సాగు నీటినిఆదా చేయడం, సేంద్రియ పద్ధతులను పాటించడం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ మాట్లాడుతూ వానకాలంలో వ్యవసాయ యూనివర్సిటీ సూచించినటువంటి వారి రకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డా. సుజాత డా. రాజేందర్ చిన్న శివునూర్ సర్పంచ్ సుంచనకోట వరలక్ష్మి స్వామి, పులిమామిడి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు గౌతమి, హరిత , మరియు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## రాజుపేటలో విచిత్ర ఘటన.. కాలువపై గ్రామంలో భిన్నాభిప్రాయాలు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 11:**రాజుపేట గ్రామంలో కాలువ నిర్మాణ పనుల విషయంలో గ్రామస్థుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కొందరు గ్రామస్తులు కాలువ నిర్మాణం అవసరమని కోరగా, మరికొందరు కాలువలు వద్దంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు.

గ్రామపంచాయతీ అధికారులు జెసిబి యంత్రంతో పనులు ప్రారంభించేందుకు గ్రామానికి చేరుకోగా, స్థానికుల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకోవడం తో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

పరిస్థితిని గమనించిన గ్రామపంచాయతీ అధికారి తాత్కాలికంగా పనులను నిలిపివేసి, జెసిబితో అక్కడి నుంచి వెనుదిరిగినట్లు సమాచారం. సమస్యపై గ్రామస్థులతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తోంది.

స్థానిక గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఘటన స్థలంలో పాల్గొన్నారు.

## "మైనర్ బాలికకు న్యాయం చేయాలి -- బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్టు చేయాలి"

- **"బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి"**
- **ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో నగర మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో ఆందోళన -- దిష్టిబొమ్మ దహనం**



**సికే న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో నగర మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు సాయి భగీరథపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరియు బీజేపీ పార్టీ పరస్పరం ఒకరిని ఒకరు కాపాడుకునే రాజకీయాలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. సాధారణ ప్రజలకు ఒక న్యాయం, అధికార నాయకుల కుటుంబాలకు మరో న్యాయం అమలు అవుతోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో "చట్టం ముందు అందరూ సమానులే" అని చెప్పినా, ఇప్పుడు మైనర్ బాలికకు జరిగిన అన్యాయంపై ప్రభుత్వం మౌనం వహించడం దురదృష్టకరమన్నారు. ఒక మైనర్ బాలిక కుటుంబం ఫిర్యాదు చేసినప్పటికీ కఠినమైన సెక్షన్లు నమోదు చేయకుండా కేసును బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

"బేటీ బచావో -- బేటీ పడావో" అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పే బీజేపీ నాయకులు, ఇప్పుడు బాలికల రక్షణ విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. దేశం కోసం, ధర్మం కోసం అంటూ ప్రజలను మోసం చేసే నాయకుల అసలు స్వరూపం బయటపడిందన్నారు.

బండి సంజయ్ వెంటనే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని, లేకపోతే ప్రధాని నరేంద్ర మోడీ ఆయనను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నిందితుడిని కాపాడే ప్రయత్నాలు ఆపి, బాధిత బాలికకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, బిచ్చల తిరుమలరావు, మాజీ కార్పొరేటర్ మక్బూల్,జ్యోతి రెడ్డి , మేకల సుగుణరావు, షకీనా, ఎండీవై పాషా, కందాల వీరేందర్, సత్తార్ మియా, కోడి వీరబాబు, చిన్న నాగరాజు, ఉస్మాన్, బలుసు మురళీకృష్ణ, సతీష్ ,కోడిరెక్కల ఫ్రాన్సిస్, తీగల సతీష్ గౌడ్, పోలెపొంగు వెంకట్, పిట్టల తిరుమల్, మైబూబ్, జావిద్, రమేష్, ప్రవీణ్, దేవరకొండ నాగేశ్వరరావు, గుంటి రాజు, పిట్టల హరి, మిర్యాల రమేష్, సత్తి శివకృష్ణ, దోసపాటి మణికంఠ, ధారా విజయ్ కుమార్, సన్మంతరావు, వెంకట్ లాలు తదితరులు పాల్గొన్నారు.

# నక్కపల్లి తాహిశీల్దార్ కార్యాలయంలో ఏసిబి దాడులు.

**పాస్ బుక్ కోసం"పది లక్షలు"డిమాండ్ చేసిన పెదతీ నార్ల వీఆర్వో..**

**"లక్ష ఎభై"వేలు లంచం పుచ్చుకొంటు ఏసిబికి చిక్కిన వీఆర్వో చిట్టి బాబు.**



**నక్కపల్లి/అనకాపల్లి జిల్లా మే11 సికే న్యూస్ ప్రతినిధి:**అవినీతి నిరోధక శాఖ నిర్వహిస్తున్నా దాడుల్లో ఎక్కువగా రెవెన్యూ చేపలు చిక్కుతున్నాయి.ఈ నేపథ్యంలోనే సోమవారం భారీ తిమింగలం ఏసిబి వలకు చిక్కింది.రైతుకు పాస్ పుస్తకం చేసి ఇవ్వడానికి ఓ గ్రామ రెవె న్యూ అధికారి ఏకంగా పది లక్షలు లంచం డిమాండ్ చేసి ఏసిబికి చిక్కిన సంఘటన జిల్లాలో సంచలనం రేకెత్తించింది.ఒకవైపు అవినీతి నిరోధక శాఖ దాడులు చేస్తున్న అవినీతి అధికార్లు జంకడం లేదు.దొరికినంత దోచుకో అన్నా పార్మ్యూలను తూచా పాటిస్తున్నారు.అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల తహసీల్దార్ కార్యక్రమంలో సోమవారం ఏసిబి దాడులు జరిగాయి.మండలంలోని పెదతీనార్ల వీఆర్వో చిట్టిబాబు ఐదు ఎకరాల భూమికి పాస్ బుక్ ఇవ్వడానికి పది లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు.అంత పెద్ద మొత్తంలో లంచం ఇవ్వడానికి ఇష్టపడని రైతు అవినీతి నిరోధక శాఖ అధికార్లను ఆశ్రయించారు. ఏసిబి అధికార్లు ఇచ్చిన సూచనలు మేరకు రైతు సోమవారం లక్షా ఎభై వేల రూపాయలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసాడు.ఈ మేరకు పెద తీనార్ల వీఆర్వో చిట్టి బాబు విశాఖ ఎయిర్ పోర్ట్ వద్ద రైతు నుండి లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు వల పన్ని పట్టుకున్నారు.ఈ మేరకు నక్కపల్లి తహసిల్దార్ కార్యాలయంలోను నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో వీఆర్వో చిట్టిబాబు నివాసలో ఏకకాలంలో దాడులు నిర్వహించినట్టు ఎసిబి డిఎస్పి రమణమూర్తి తెలిపారు.ఇంకా విచారణ కొనసాగుతుంది.

## వివోఏలా సమ్మె నగర



**మే 11 (సీ కే న్యూస్) చేగుంట :**మే 18 నుంచి వివోఏల సమ్మె నగర మోగనుంది, రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, వివోఏ ల రాష్ట్ర కమిటీ మేరకు మే 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవదిక సమ్మె చేపట్టినట్లు చేగుంట వివోఏ ల సంఘం సభ్యులు ప్రకటించారు సోమవారం మండల ఏపీఎం దుర్గాప్రసాద్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న విఓఏ లకు : కనీస వేతనం 20000వేలకు పెంచాలని.ఆరోగ్య హెల్త్ పాలసీ , పదోన్నతులు ఆరోగ్య బీమా, ట్యాబ్ స్వాకర్యం కల్పించాలనివిన్నవించారు .న్యాయమైన డిమాండ్ లు తీర్చాక పోతే వెనక్కి తగ్గేది లేదని తెలిపారు ఈ కార్యక్రమం లో అవుబోతు స్వామి, భానుప్రయ్, కవిత, హారిక, అరుణ, పద్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో జనగణన ప్రక్రియకు ఏర్పాట్లు వేగవంతం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 11,**ప్రభుత్వం ఆదేశాల మేరకు జనగణన ప్రక్రియ ప్రారంభించేందుకు భద్రాచలం పట్టణాన్ని 78 బ్లాకులుగా విభజించి ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించినట్లు భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఇంటింటికి తిరిగి కుటుంబాల జాబితా సేకరణతో పాటు లేఅవుట్ మ్యాపింగ్ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

సోమవారం భద్రాచలం పట్టణంలోని పలు కాలనీలలో పర్యటించిన తహసీల్దార్, ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు జనగణన ప్రారంభానికి ముందు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు అందించారు. ప్రతి బ్లాక్‌లో 150 నుండి 200 కుటుంబాలను గుర్తించి ఈ నెల 13వ తేదీ వరకు హౌస్ లిస్టింగ్ మరియు మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ నెల 14వ తేదీ నుండి ఇండ్ల గణన ప్రక్రియ ప్రారంభించి జూన్ 9 నాటికి పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన వెల్లడించారు.

తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు మరియు రెవెన్యూ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ చోరీ.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 11.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో బత్తిని సెట్టయ్య గౌడ్ సన్నాఫ్ భవాని వయసు 50 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం మరియు హెచ్ఎంటీవీ రిపోర్టర్ మండల కేంద్రంలో ఆయన నివాసం దగ్గర అతని మోటార్ సైకిల్ పదో తేదీ న 10 గంటలకు పార్కు చేయబడింది బండి నెంబరు టీ జీవో 7స్త్రశీ7స్త్ర 208 రెండు గంటల సమయంలో మధ్యాహ్నం చేసేసారికి మోటార్ సైకిల్ కనిపించడం లేదు వెంటనే అతను పోలీస్ స్టేషన్కు వెళ్లి కంప్లైంట్ ఇచ్చినారు గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడవచ్చని మోటార్ సైకిల్ కనిపెట్టి ఇవ్వవలసిందిగా బాధితుడు బత్తిని శెట్టయ్య .

స్థానిక పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకున్నారు.

ఎస్సై యుగంధర్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినమని పత్రికా ప్రకటన ద్వారా తెలిపినారు.



# ఓహో.. నిజమేనా!?


మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు వశిష్ట కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం "విశ్వంభర". వాస్తవానికి ఈ చిత్రం జనవరి 2025లో ప్రేక్షకుల ముందుకు వస్తుందని భావించారు. కానీ, ఈ సినిమా విడుదల వాయిదా పడుతూ వస్తోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించి సోషల్ మీడియాలో అనేక రకాల పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల వినిపించిన రూమర్ ప్రకారం, సినిమా రెండు భాగాలుగా విడుదలవుతుందని ప్రచారం జరిగింది. అయితే, దర్శకుడు వశిష్ట స్పందిస్తూ ప్రచారాన్ని కొట్టిపారేశారు. ఆ వార్తలపై వ్యంగ్యంగా స్పందిస్తూ, "ఓహో, నిజమేనా ?" అని బదులివ్వడం ద్వారా ఆయన ఆ పుకార్లకు ముగింపు పలికారు. కాగా ఈ సినిమాలో త్రిష కృష్ణన్ కథానాయికగా నటిస్తోంది. 'జగదేకవీరుడు అతిలోకసుందరి' సినిమాలోని వినోదం, 'హిట్లర్'లోని సెంటిమెంట్ ఈ సోషియో ఫాంటసీ సినిమాలో కనిపిస్తాయని సమాచారం. కాగా సృష్టి, స్థితి, లయ ఈ మూడింటి నేపథ్యంలో ఈ కథ సాగుతుందట. ఈ భారీ చిత్రానికి ఆస్కార్ విన్నర్ కీరవాణి సంగీతం అందిస్తుండగా యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఈ చిత్రంలో ఆషిక రంగనాథ్, రమ్య పసుపులేటి, ఇషా చావ్లా మరియు అశ్రిత వేముగంటి నందూరి కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# మమిత ప్లేస్‌లోకి మానస





హీరో శర్వానంద్, శ్రీను వైట్ల కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా 'జార్జ్ క్రిష్'. అయితే, ఈ సినిమాలో హీరోయిన్‌గా మమితా బైజును ఫిక్స్ చేసినట్టు ఆ మధ్య వార్తలు వచ్చాయి. తాజాగా ఇప్పుడు మరో పేరు వినిపిస్తోంది. హీరోయిన్ మానస వారణాసిని ఫైనల్ చేసే ఆలోచనలో టీమ్ ఉందని తెలుస్తోంది. మరి ఈ వార్త నిజమైతే.. మమితా బైజు సినిమా మానస వారణాసికి వెళ్ళిపోయినట్టే. ఇక మరోవైపు శర్వానంద్ ఇప్పటికే ఈ సినిమా కోసం తన లుక్‌పై కసరత్తులు చేస్తున్నాడు. బైకర్ కోసం సన్నబడ్డ శర్వా.. ఈ సినిమా కోసం కొంచెం వెయిట్ పెరగబోతున్నాడు. ఇక ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నాయి. అయితే, గోపీచంద్ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ కామెడీ 'విశ్వం' ఏవరేజ్ గా నిలిచింది. దీంతో, ఎలాగైనా మళ్లీ టాలీవుడ్‌లో తన తర్వాత సినిమాతో బిజీ అయ్యేందుకు శ్రీనువైట్ల తెగ కష్ట పడుతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించనుంది. మరి శర్వానంద్‌కి శ్రీనువైట్ల ఎలాంటి హిట్ ఇవ్వబోతున్నాడో చూడాలి.



# పూజా.. స్కిన్ షోపై ట్రోల్స్

తెలుగు సినిమా నుంచి కెరీర్ స్టార్ట్‌చేసి అతి తక్కువ సమయంలోనే సాలిడ్ స్టార్డం సాధించుకున్న కొందరు హీరోయిన్లలో పూజా హెగ్డే ఒకరు. తన గ్లామర్ మరియు నటనతో దక్షిణాది సినిమాలో, ముఖ్యంగా తెలుగు ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా స్థిరపడిన ఆమె, కొంతకాలం క్రితం తనకు గుర్తింపు ఇచ్చిన సౌత్ సినిమాపైనే వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం పెద్ద దుమారానికి కారణమైంది.
ఆ తర్వాత క్రమంగా సౌత్‌లో పూజా హెగ్డే దాదాపు కనుమరుగైంది. అయితే ప్రస్తుతం ఆమె కోలీవుడ్‌లో సినిమాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆమె తాజాగా 'తేరా హోం టౌన్' అనే బాలీవుడ్ సినిమాలో చేసిన గ్లామర్ షోపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సౌత్ సినిమా గురించి పలు వ్యాఖ్యలు చేసిన పూజా, బాలీవుడ్‌లో మాత్రం అంతకు మించిన స్కిన్ షో చేయడం ఏమిటని దక్షిణాది సినిమా అభిమానులు సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. దీనిపై పూజా హెగ్డే స్పందిస్తుందా? లేక లైట్‌గా తీసుకుంటుందా? అనేది చూడాలి.

ఫోస్టార్!


మీనాక్షి చౌదరి

# 'స్పిరిట్' కోసం లాంగ్ షెడ్యూల్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'స్పిరిట్' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం పవర్ ఫుల్ కాప్ స్టోరీగా తెరకెక్కనుంది. సమీప భవిష్యత్తులో సినిమాకు సంబంధించిన కీలక షెడ్యూల్ ప్రారంభం కాబోతోంది. షెడ్యూల్‌లో భారీస్థాయి యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. కొత్త షెడ్యూల్‌లో ప్రభాస్‌కు, విలన్ పాత్రలో నటిస్తున్న వివేక్ ఒబెరాయ్‌కు మధ్య వచ్చే యాక్షన్ సన్నివేశాలు షూట్ చేస్తారట. యాక్షన్ సీక్వెన్స్‌ల కోసమే దాదాపు రెండు నెలలపాటు షూటింగ్ కొనసాగనుంది. చిత్రంలో త్రుప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభాస్ లుక్ వైల్డ్ అండ్ మాస్ అవతార్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్‌తో సందీప్‌రెడ్డి మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా పూర్తి చేసినట్టు సమాచారం. ఈ చిత్రాన్ని టి-సిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నాయి. 'స్పిరిట్' మెయిన్ కథాంశం చాలా యూనిక్‌గా ఉంటుందని, సందీప్‌రెడ్డి వంగా నుంచి మరో వినూత్న అనుభవం ఉంటుందని సినిమా ప్రేమికులు వేచి చూస్తున్నారు.



# సూర్య.. ఊరమాస్ కంబ్యాక్

కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య హీరోగా నటిస్తున్న మాస్ చిత్రం "కరుప్పు". దర్శకుడు ఆర్జే బాలాజీ తెరకెక్కిస్తున్న మాస్ అండ్ కోర్ట్‌రూమ్ యాక్షన్ డ్రామా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చూసిన తర్వాత సూర్య ఫ్యాన్స్ ఇది తమ హీరోకి పక్కా మాస్ కంబ్యాక్ అని నిర్ధారించుకున్నారు. అంత బలంగా ఆర్జే బాలాజీ ట్రైలర్‌ని తీర్చిదిద్దడం విశేషం. మొదట ఎమోషనల్ టోన్‌తో ప్రారంభమైన ట్రైలర్, అక్కడ నుంచి మాస్ మూమెంట్స్, క్రేజీ యాక్షన్, త్రిష సరసన లవ్ ట్రాక్‌లతో ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. అంతేకాదు, సూర్యకి విలన్‌గా దర్శకుడు ఆర్జే బాలాజీనే తెరపై కనిపించడం మరో హైలైట్‌గా నిలిచింది. మొత్తంగా ఇది ఒక పూర్తిస్థాయి ప్యాక్డ్ ట్రీట్‌గా అనిపిస్తుంది. ట్రైలర్‌లో విజువల్స్ అన్నీ ఒక ఎత్తు అయితే, వాటన్నింటికీ ప్రాణం పోసి బిగ్గెస్ట్ హైలైట్‌గా నిలిచింది మాత్రం సాయి అభ్యంకర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్. ఆయన స్కోర్ మొత్తం ట్రైలర్ మొమెంటమ్‌నే మార్చేసిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో తమిళ్, తెలుగు రెండు భాషల్లోనూ సూర్య గట్టి కంబ్యాక్ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. చిత్రానికి డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాణం వహిస్తుండగా, మే 14న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# జన నాయగన్‌పై తేల్చేసిన నిర్మాత

ఇళయ దళపతి విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్'. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్, సినీ కెరీర్‌కు ఈ సినిమాతోనే తెరదించారు. రాజకీయాల్లో శాశ్వతంగా కొనసాగుతానని ముందే ప్రకటించిన విజయ్, సీఎంగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు. దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కించిన ఈ సాలిడ్ మాస్ యాక్షన్ డ్రామా విజయ్ కెరీర్‌కు ఘనమైన ముగింపు అనిపిస్తోంది. అయితే పలు అడ్డంకులు ఎదుర్కొన్న ఈ చిత్రం ఎట్టకేలకు రిలీజ్‌కు సిద్ధమైంది. ఇన్నాళ్లు రకరకాల సమస్యలు చుట్టుముట్టిన ఈ సినిమా ఇక ఆగేది లేదని కేవీఎన్ ప్రొడక్షన్స్ అధినేత స్పష్టత ఇచ్చారు. సీఎంగా ప్రమాణం చేసిన విజయ్ ఆఖరి సినిమా మరో రెండు వారాల్లో విడుదల అవుతుందని అధికారికంగా ధృవీకరించారు. దీన్నిబట్టి 'జన నాయగన్' మే 28కి లాక్ అయిపోయిందని చెప్పవచ్చు. విజయ్ అభిమానులకు ఇది నిస్సందేహంగా బిగ్ పాజిటివ్ న్యూస్.

